# ప్రశ్నల తయారీలో స్పష్టత అవసరం

సి.సి.ఇ. విధానంలో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయడం కంటే కూడా మంచి ప్రశ్నలను ప్రశ్నలను రూపకల్పన చేయడం చాలా ముఖ్యమైనది. అపుడే అవి విద్యార్థుల స్థాయికి చేరుకుంటాయి. ప్రశ్నలతో విద్యార్థి తికమక పెట్టేలా చేయకూడదు. విద్యార్థులను ఇబ్బంది పెట్టడం కోసమని క్రొత్త విధానంలో ప్రశ్నలు రూపకల్పన చేసేటపుడు స్పష్టంగా సరియైన రీతిలో ప్రశ్నను సంధించినపుడే అవి విద్యార్థులకు అవగాహన అవుతాయి. లేదంటే తికమక పడి నిందించడం ఖాయం.

విద్యార్థులకు కేవలం తను చదివే పాఠ్యపుస్తకమే కాదు, అతను ఎదుర్కొనబోయే ప్రశ్న పత్రం కూడా చైల్డ్ ఫ్రెండ్లీ అనిపించేలా ఉండాలి. అపుడే అది సి.సి.ఇ. అవుతుందని నా అభిప్రాయం. మీలో ఎందరు ఏకీభవిస్తారో ?!

అందులో ఏ విద్యా ప్రమాణం క్రింద ఎలాంటి ప్రశ్నలను ఎంపిక చేయాలని నిర్ణయించుకోవడానికి చక్కని ప్రణాళిక అవసరం.

విద్యా ప్రమాణం-5 కు సంబంధించి ఎటువంటి ప్రశ్నలను అడుగవచ్చు ? ప్రశ్నలను ఏ విధంగా అడగాలి ?

విద్యా ప్రమాణం-5 అసలు ఏమి తెలియజేస్తుంది ?

| విద్యా ప్రమాణం-5 | వివరణ |
|---|---|
| బొమ్మలు గీయడం,<br>నమూనాలు తయారు చేయడం | తాను నేర్చుకున్న భావనలకు సంబంధించిన చిత్రాలను గీయడం ద్వారా,<br>నమూనాలు తయారు చేయడం, గ్రాఫ్ లను గీయడం ద్వారా<br>తన అవగాహనను వ్యక్తం చేయగలగాలి. |

**పై పట్టిక పాఠ్యపుస్తకము నందు ఇవ్వబడిన విషయాలను తెలియజేస్తుంది.**
**అందలి అంశాల ప్రకారం ఒక విద్యార్థి తాను నేర్చుకున్న లేదా అవగాహన కల్పించుకున్న విషయాలు లేదా భావనలను వ్యక్తపరిచే మార్గంగా ఎంపిక చేసుకునే పద్ధతులు**

**బొమ్మలు గీయడం**
**నమూనాలు తయారు చేయడం**
**గ్రాఫ్ లను గీయడం .......**

**అంతే తప్ప సాధారణ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయడం ఉద్దేశ్యం కాదు.**
**పైగా సి.సి.ఇ. విధానంలో (ఆంధ్ర ప్రదేశ్) రూపొందించబడిన 40 మార్కుల ప్రశ్న పత్రంలో**
**కేవలం ఒకే ఒక్క ప్రశ్న అది కూడా ఖచ్చితంగా 13 వ ప్రశ్నను ఈ విద్యా ప్రమాణం కోసం కేటాయించడం జరిగినది.**
**అంటే ఖచ్చితంగా విద్యార్థి యొక్క సృజనాత్మకత వ్యక్తపరచగలిగే మార్గం ఇదొక్కటే.**
**మరో ప్రశ్న ద్వారా బొమ్మలు గీయమని అడుగడానికి అవకాశం లేదు.**
**ఎందుకంటే వేరే విద్యా ప్రమాణాలలో గీయడం, తయారు చేయడం వంటి అంశాలు లేవు.**

**మరి ఈ విద్యా ప్రమాణానికి సంబంధించి ప్రశ్నలను ఏ విధంగా అడగాలి ?**
**ఎటువంటి ప్రశ్నలను అడుగవచ్చు ?**
**ఏ విధంగా అడుగరాదు ?**

**ఉదాహరణ :**

ప్రశ్న : లోహాలపై ఆమ్లాల చర్యను చూపే పటాన్ని గీయండి. భాగాలను గుర్తించండి.

(లేదా)

లోహాలకు మరియు ఆమ్లాలకు మధ్య జరిగే రసాయన చర్యను చూపే పటము గీచి భాగములను గుర్తించండి.

(లేదా)

జింక్ ముక్కలపై సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లం యొక్క చర్యను తెలిపే ప్రయోగపు పటాన్ని గీయండి. భాగాలు గుర్తించండి.

(లేదా)

జింక్ ముక్కలపై ఆమ్లం చర్య వల్ల హైడ్రోజన్ వాయువు వెలువడునని తెలిపే ప్రయోగ పటం గీయండి.

(లేదా)

$Zn + 2HCl \rightarrow ZnCl_2 + H_2$

ఈ రసాయన చర్యకు సంబమధించిన ప్రయోగపు పటం గీయండి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

ఇలా వివిధ రకాలుగా ఒకే ప్రశ్నను అడుగవచ్చు.

**అయితే .....**

**ఈ దిగువ ప్రశ్నను పరిశీలించండి.**

ప్రశ్న : జింక్ ముక్కలతోటి సజల హైడ్రోక్లోరిక్ ఆమ్ల చర్య జరిపి ఒక వాయువును విడుదల చేయును.

(i) ఏ వాయువు విడుదల అగును ?

(ii) విడుదలైన వాయువును ఏ విధంగా నిర్ధారిస్తారు ?

(iii) ఈ ప్రయోగానికి సంబంధించిన పటాన్ని గీయండి. భాగాలను గుర్తించండి.

అని ఇవ్వబడినది అనుకుందాం. ఈ సందర్భంలో

జింక్ ముక్కలతోటి సజల హైడ్రోక్లోరిక్ ఆమ్ల చర్య జరిపి ఒక వాయువును విడుదల చేయును.

(i) ఏ వాయువు విడుదల అగును ?

(ii) విడుదలైన వాయువును ఏ విధంగా నిర్ధారిస్తార్తుయి. కనుక విద్యా ప్రమాణం-3 కు సంబంధించినవి అవుతాయి గానీ, విద్యా ప్రమాణం-5 కు సంబంధించినవి కావు.

ఈ ప్రశ్నల వరకు ప్రయోగానికి సంబంధించిన అవగాహనను తెలియజేస్తాయి. అంతే తప్ప విద్యార్థుల సృజనాత్మకతను బొమ్మలను గీయడం ద్వారా గానీ లేదా గ్రాఫ్‌లను గీయడం ద్వారా గానీ వ్యక్తపరిచే విధంగా ఉండవు.

కనుక

ఇలాంటి వాటిని విద్యా ప్రమాణం-5 ఖాతాలో ఇవ్వడం ఖచ్చితంగా అసమంజసమే అవుతుంది.

అంతగా అలాంటి ప్రశ్నలను అడగాలంటే ఏ ఒక మార్కు ప్రశ్నలుగానో లేదా రెండు మార్కుల ప్రశ్నలుగానో ఇవ్వవచ్చును.

రెండు మూడు ప్రశ్నలను కలిపి కూడా ఇవ్వవచ్చును.

అంతే తప్ప

ఈ ప్రశ్నలో వాటిని ఇరికించి ఈ విద్యా ప్రమాణాన్ని దాని నిర్దిష్టతను కోల్పోయేలా చేయరాదని నా అభిప్రాయం.

IGNITE PHYSICS THINK BETTER
ignitephysics.weebly.com

ప్రశ్న: దంత వైద్యుడు దంతాలను పరీక్షించుటకు పుటాకార దర్పణాన్ని ఉపయోగిస్తారు. దంత స్థానం మరియు వాటి ప్రతిబింబ స్థానాలను తెలియజేయు రేఖా చిత్రాన్ని గీయుము. ప్రతిబింబ లక్షణాలను తెలుపుము.

ఈ ప్రశ్న AS-5 గా ఇవ్వబడినది.

అయితే

AS-5 ప్రకారం విద్యార్థి తన అవగాహనను చిత్రాలు గీయడం ద్వారా, నమూనాలు తయారు చేయడం ద్వారా, గ్రాఫ్ లను గీయడం ద్వారా వ్యక్త పరచగలిగే ప్రశ్నలను మాత్రమే ఇవ్వవలయును.

ఇవ్వబడిన ప్రశ్నలో ...

దంత వైద్యుడు దంతాలను పరీక్షించుటకు పుటాకార దర్పణాన్ని ఉపయోగిస్తారు. దంత స్థానం మరియు వాటి ప్రతిబింబ స్థానాలను తెలియజేయు రేఖా చిత్రాన్ని గీయుము.

ప్రశ్నందలి ఈ భాగం AS-5 అవుతుంది. కానీ

ప్రతిబింబ లక్షణాలను తెలుపుము. అనేది AS-5 కు చెందదు.

ప్రశ్న: జింక్ ముక్కలు, హైడ్రోక్లోరిక్ ఆమ్లంతో చర్య జరిపే ప్రయోగానికి సంబంధించిన పటాన్ని గీయండి. ఇందులో వెలువడే వాయువును ఎలా పరీక్షిస్తావు?

ఈ ప్రశ్న AS-5 గా ఇవ్వబడినది.

అయితే

ఇవ్వబడిన ప్రశ్నలో ...

జింక్ ముక్కలు, హైడ్రోక్లోరిక్ ఆమ్లంతో చర్య జరిపే ప్రయోగానికి సంబంధించిన పటాన్ని గీయండి.

ప్రశ్నందలి ఈ భాగం AS-5 అవుతుంది. కానీ

ఇందులో వెలువడే వాయువును ఎలా పరీక్షిస్తావు? అనేది AS-5 కు చెందదు.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

ప్రశ్న: ప్రక్క పటం చూడండి.

5 కి.గ్రా. ల ద్రవ్యరాశి గల కోతి 2 మీ/సె$^2$. త్వరణంతో తాడు సహాయంతో పైకి వెళ్తుంది.

పై సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.



(ఎ) కోతి పై గల ఫలిత బలం యొక్క దిశ ఏది?

(బి) ఆ ఫలిత బలం యొక్క పరిమాణం ఎంత ?

(సి) కోతి బరువెంత ?

(డి) కోతి యొక్క స్వేచ్ఛా వస్తు పటం () గీయండి.

ఆ త్రాడులో ఏర్పడే తన్యత ఎంత ?

ఈ ప్రశ్న **AS-5** గా ఇవ్వబడినది.

అయితే

**AS-5** ప్రకారం విద్యార్థి తన అవగాహనను చిత్రాలు గీయడం ద్వారా, నమూనాలు తయారు చేయడం ద్వారా, గ్రాఫ్ లను గీయడం ద్వారా వ్యక్త పరచగలిగే ప్రశ్నలను మాత్రమే ఇవ్వవలయును.

అయితే

ఇవ్వబడిన ప్రశ్నలో ...

(ఎ) కోతి పై గల ఫలిత బలం యొక్క దిశ ఏది?

(బి) ఆ ఫలిత బలం యొక్క పరిమాణం ఎంత ?

(సి) కోతి బరువెంత ?

(డి) ................................................

ఆ త్రాడులో ఏర్పడే తన్యత ఎంత ?

ప్రశ్ననందలి ఈ భాగం **AS-5** ఎలా అవుతుంది. ఏ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది.

పైగా ఒకే ప్రశ్నలో నాలుగు ఉప ప్రశ్నలను ఇవ్వడం వల్ల మార్కుల కేటాయింపు ఎలా చేయాలి.

ప్రతీ ప్రశ్నకు ఒక మార్కు అని భావిస్తే (డి) ఉప ప్రశ్నకు కూడా ఒక మార్కు ఇవ్వవచ్చును.

మరలా (డి) ఉప ప్రశ్నలో రెండు ప్రశ్నలు ఇవ్వబడినాయి. పటము గీయండి , తన్యత లెక్కించండి.

అంటే పటమును గీచినందుకు అర మార్కు కేటాయించాలా?

అలాంటపుడు ఇటువంటి ప్రశ్నను ఇచ్చినా ఒకటే ఇవ్వకపోయినా ఒకటే ! కాదంటారా !

ఇలాంటి అంశాలకు మరలా సామర్థ్యాల వారీగా మార్కులను వేయడం. లేని మార్కులను ఉన్నవిగా చూపించి ఫలానా సామర్థ్యంలో మార్కులు రాలేదు అని చూపడం అవసరమా ? అనిపించింది.

ignitephysics.weebly.com

ప్రశ్నలను తయారు చేసేటపుడు ఖచ్చితంగా

స్పష్టత అవసరం. నిర్దిష్టత అవసరం. విశ్వసనీయత అవసరం. లక్ష్యాత్మకత అవసరం.

ప్రశ్నలకు సమాధానాలు విద్యార్థులు వ్రాస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవడం కూడా అవసరమే.

??????????????????????????????!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!..........................!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!???????????????????

**ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ( సిసిఇ కనుక )**

**ఇంకా ఇంత కంటే మంచి రూపంలో ప్రశ్నను తయారు చేయాలి.**

## The Question Paper Should also be Child Friendly

**ఈ వ్యాఖ్యను సకారాత్మకంగా భావించగలరని భావిస్తున్నాను.**

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com